# పురాతన ఆలయాలకు పెట్టింది పేరు పిల్లలమర్రి

తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న సూర్యాపేట మండలం పిల్లలమర్రి గ్రామం.

ఆ ఊరు పేరు వినగానే పురాతన దేవాలయాలు, చారిత్రాత్మక కట్టడాలు గుర్తొస్తాయి.

ఇక్కడ కొలువైన శివుడు , చెన్నకేశవులు భక్త జనానికి ఆరాధ్యంగా వెలుగొందుతున్నారు.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా ఉత్సవాలను ఐదు రోజుల పాటు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఎరుకేశ్వర నామేశ్వర త్రికుటేశ్వరాలయాలను తిలకించెందుకు నిత్యం పర్యాతకులు భక్తులతో గ్రామంలో సందడిగా ఉంటుంది. సూర్యాపేట మండలంలోని పిల్లలమర్రి గ్రామం ఎన్నో శివాలయాలకు వేదికైంది. వాణి నా రాణి అని చెప్పి మెప్పించిన పిల్లలమర్రి పిన వీరభద్రున్ని తన ఆడబిడ్డగా నిలుపుకున్న కమనీయసీమ పిల్లలమర్రి. సూర్యాపేట నుండి హైదరాదాద్‌కు వెళ్ళే జాతీయ రహదారికి మూడు కిలొమీటర్ల దూరం వెళ్తే పిల్లలమర్రి గ్రామం వస్తుంది. కాకతీయులు ఆంధ్ర దేశాన్ని పాలించిన కాలం ఈ గ్రామన్ నిజంగా స్వర్ణయుగం. రేచర్లరెడ్డి వంశీయులు కాకతీయులకు సేవానులుగా , మహా సామంతులుగా ఆమనగడ్డ .ఎలకతుర్తి, పిల్లలమర్రి గ్రామలను పాలించారు.వారి మహ్హా సామంతులైన రీచర్ల బేతిరెడ్డీ ఆమనగల్లును రాజధానిగా పాలింఛ్గే రోజుల్లొ పిల్లలమర్రి గ్రామాన్ని నిర్మించారు.అనంతరం తన రాజధానినీ పిల్లలమర్రి గ్రామంగా ప్రకటించి పిల్లలమర్రి బేతిరెడ్డీగా ప్రఖ్యాతి వహించడు. ఎరుకేశ్వరాలయం ప్రాంగణంలో 800 సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో తీసిన పురాతన బావి నేటికి దర్శనమిస్తోంది. నిత్యాం నీటితో బావి కళకళలాడుతూ కనిపిస్తోంది.పురాతన శివాలయాల్లో స్థంభాలు సప్తస్వరాలు వినిపించడం ప్రత్యేకత. గ్రామంలో సభలు సమావేశాలు జరుపుకునేందుకు నామేశ్వరాలయం ఎదుట 1990 వెంపటి వంశస్థులు గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు డయాస్ ఏర్పాటు చేయడం జరిగింది. నేటికి ఏ సమావేశాలు జరిగినా ఇక్కడే జరుపుకోవడం విశేషం.

పిల్లలమర్రి రాజకీయంగా చైతన్యమైన గ్రామం ఈ గ్రామంలో ఎక్కువగా పాడి, వ్యవసాయం పై ప్రజలు ఆధారపడుతూ జీవనం కొనసాగిస్తున్నారు. మూసీ ఆనకట్టు కావడంతో మూసీ ఎడమ కాలువ గ్రామంలో శుభసముద్రం చెరువు గుండా ఇతర గ్రామాలకు సాగునీరు అందుతుంది. ఎక్కువ శాతం ఎప్పుడు చెరువు జలకళతో ఉంటుంది. చెరువు కింద సుమారు 500 ఎకరాలకు పైగా సాగవుతుంది. మూసీలో నీరు లేనప్పటికి పిల్లలమర్రి గ్రామంలో 1184 ఇళ్ళు ఉన్నాయి. జనాభా 2011 లెక్కల ప్రకారం 3742 ఉండగా, ప్రస్తుతం నాలుగు వేల పై చిలుకు జనాభా ఉంది. గతంలో ఓటర్లు 2800 మంది ఉండగా ప్రస్తుతం 3207 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1808 మంది ఉండగా, 1401 మంది మహిళలు ఉన్నారు. అక్షరాస్యత ఎక్కువగ్గనే ఉంది. సుమారు వంద మంది పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. గ్రామంలో ఎక్కువగా బీసి, ఎస్సి ఓటర్లు ఉన్నారు. ఎక్కువగా ఎస్సీలు,గౌడ్స్,యాదవులు ఉన్నారు.మిగతా కులస్థులు చాలా తక్కువ. రెడ్డిఎ కుటీంబీకులు గువ్వా వంశస్తులు 40 కుటుంబాలు ఉన్నారు. కొద్ది సంఖ్యలో ఉన్నప్పటికీ వీరికి ఎక్కువగ వ్యవసయభూములు ఉండటంతో పాటు

ఆర్థికంగా బలంగా ఉన్నారు. ఎనిమిది కుటుంబాలకు చెందిన వారు అమెరికాలో  స్థిరపడ్డారు.గ్రామంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.ఈ పాఠశాలలో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇటీవల మొదెల్ అంగన్వాడి పాఠశాలను ఎర్పాటు చెసి ప్రీ ప్రైమరి ఇంగ్లీషు మీడియం ఏర్పాటు చెసెందుకు కొంత మంది యువత, ఉద్యోగస్తులు  ముందుకు వచ్చారు. ప్రస్తుతం చందాలు వేసుకొని  ప్రైమరీ  పాఠశాలలో ఇంగ్లిషు మీదియం ప్రవేశ పెట్టేందుకు  స్ఫూర్తి అసోసియెషన్ సభ్యులు ముందుకు వచ్చారు. ఇప్పటికే ప్రజ్ఞాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు విరాళాలు ప్రకటించారు.